WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టె ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 232 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 19 ఆగస్టు 2025 | వెల : 2-00

## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

### కేంద్ర మంత్రులకు లోకేశ్ అభ్యర్థన



- నిర్మల, నడ్డా, గడ్కరీ, పురీ, సోనోవాల్, జైశంకర్, వైష్ణవ్, పీయూష్‌లతో భేటీ
- యూరియా కొరత తీర్చండి.. కానూరు-బందరు రోడ్డు విస్తరించండి
- డేటా సిటీ స్థాపనకు చేయూతనివ్వండి.. బీపీసీఎల్ రిఫైనరీకి సహకరించండి
- దుగరాజపట్నం పోర్టు అభివృద్ధి చేయండి.. విదేశాల్లోని 35 లక్షల మంది ప్రవాసాంధ్రుల సంక్షేమానికి బీమా స్కీంలు విస్తరించండి
- ప్లాస్టిక్ పార్క్‌కు సహకరించండి.. విశాఖలో నైపర్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు

**న్యూఢిల్లీ/అమరావతి, స్వర్ణసాగరం**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రులకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి జేపీ నడ్డా.. ఉపరితల - మిగతా3లో

## వణుకుతున్న ఉత్తరాంధ్ర

- 7 జిల్లాల్లో కుండపోత
- 24 గంటల వ్యవధిలో అల్లూరి జిల్లా పాడేరులో 16.1 సెం.మీ. వర్షం
- పొంగుతున్న వాగులు, వంకలు
- 1.83 లక్షల ఎకరాల్లో నీటమునిగిన పంటలు



**అమరావతి, స్వర్ణసాగరం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఉత్తరాంధ్ర జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలోని 7 జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, ఏలూరు జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో 7.3 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. పార్వతీపురం మన్యం జిల్లా గుళ్ల సీతారామపురంలో 6.6, శ్రీకాకుళం జిల్లా ఆమదా లవలసలో 6, అల్లూరి జిల్లా కొత్తూరులో 5.9 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది. అంతకుముందు ఆదివారం ఉదయం నుంచి సోమవారం - మిగతా3లో



## ఉపరాష్ట్రపతి పదవికి ఇండియా అభ్యర్థి తిరుచీ శివ

- తమిళనాడు డీఎంకే ఎంపీ పేరు తెరపైకి
- ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు పోటీగా ఇండియా కూటమి వ్యూహాత్మక నిర్ణయం
- నామినేషన్ల దాఖలుకు 22 వరకు గడువు



5

## సీఈసీపై అభిశంసన?

- తీర్మానానికి విపక్షాలు సిద్ధం.. త్వరలో నిర్ణయం!
- రాజ్యాంగ విధుల నిర్వహణలో ఈసీ పూర్తిగా విఫలమైందని ఆరోపణ
- ఎన్నికల కమిషన్ (ఈసీ) విఫలమైన దరిమిలా పోరాటాన్ని మరింత తీవ్రం చేయాల్సిన అవసరం ఉంది
- ఓట్ల చోరీపై పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు సీఈసీకి వ్యతిరేకంగా అభిశంసన తీర్మానం

2

## మేమిచ్చిన నోటీసులే తీసుకోరా..?


### వారం రోజులు సెలవులో ఉన్నానని పోస్టుమేన్ చేత రాయిస్తారా?
### లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ మోహన్‌పై హైకోర్టు మండిపాటు



**అమరావతి, స్వర్ణసాగరం**

వైఎస్సార్ కడప జిల్లా, లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌పై హైకోర్టు మండిపడింది. మోహన్ తాము జారీ చేసిన నోటీసులను తీసుకోకుండా ఉండేందుకు, వారం రోజులుగా తాను సెలవులో ఉన్నట్లు పోస్టుమేన్ చేత రాయించారని హైకోర్టు అభిప్రాయపడింది. ఎస్ఐ చెప్పకుంటే హైకోర్టు నోటీసుల విషయంలో ఓ పోస్టుమెన్‌కు ఇలా రాసేంత ధైర్యం ఉండదని ఘాటుగా వ్యాఖ్యానించింది. మనదేశంలో ఏ పోస్టుమేన్ కూడా ఇలా రాసే పరిస్థితి లేదని స్పష్టం చేసింది. వరుసగా ఏడు రోజులపాటు మోహన్ సెలవులో ఉన్నారని పోస్టుమేన్ రాసిన నేపథ్యంలో, అవసరమైతే పోలీస్టుస్టేషన్ నుంచి హాజరుపట్టీ తెప్పించి పరిశీలిస్తామని తెలిపింది. ఎస్ఐ తాను చాలా తెలివైన వ్యక్తినని భావిస్తున్నట్లు ఉందని - మిగతా3లో

## విషం చిమ్మడమే వైసీపీ సిద్ధాంతం



- పులివెందులలో కాలర్ ఎగరేసుకు తిరిగేలా చేశారు
- నాయకులు, కార్యకర్తలకు చంద్రబాబు అభినందన
- ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ భయాందోళనలు సృష్టిస్తున్నారు
- వాళ్ల తప్పుడు ప్రచారాల్ని తిప్పికొట్టాలని శ్రేణులకు పిలుపు

**అమరావతి, స్వర్ణసాగరం**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల్ని గెలిపించి కాలర్ ఎగరేసుకు తిరిగేలా, అధినాయకత్వం గర్వపడేలా చేశారని పార్టీ నాయకులు, కార్యకర్తల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. '30 ఏళ్ల తర్వాత ఓటు వేసే అవకాశం కల్పించినందుకు దండాలు', 'వివేకానం దరెడ్డి కుటుంబానికి న్యాయం చేయండి' అని రాసి స్థానికులు బ్యాలట్ బాక్సుల్లో వేశారంటేనే పులివెందులలో పరిస్థితుల్ని అర్థం చేసుకోవ చ్చన్నారు. సామాజిక మాధ్యమాలు, సొంత మీడియా, అనుబంధ టీవీ ఛానళ్ల ద్వారా రాష్ట్రం మీద విషం చిమ్మడాన్నే వైకాపా వాళ్లు పనిగా పెట్టుకొన్నారని.. అదే వారి సిద్ధాంతమని దుయ్యబట్టారు. అమరావతి మునిగిపోయిందని, ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయని, ఊళ్లకు ఊళ్లే మునుగుతాయంటూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని కోసం పొన్నూరును ముంచేశారని, కొండవీటి వాగు ఎత్తిపోతల పంపులు పని చేయడం లేదని, ప్రకాశం బ్యారేజ్‌కు ముప్పు పొంచి ఉందని తప్పుడు వార్తల్ని ప్రసారం చేశారని ధ్వజమెత్తారు. వీటిని ఖండించి ప్రజల్ని చైతన్యపరచకపోతే.. ఇవే నిజమని నమ్మే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మొదలు గ్రామస్థాయి కార్యకర్తల వరకు పార్టీ శ్రేణులతో చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు, 'సుపరిపాలనలో తొలి అడుగు', పార్టీ సంస్థాగత నిర్మాణం, కమిటీల నియామకం సహా పలు అంశాల్ని వారితో చర్చించారు. 'వైకాపా అసత్యప్రచారాల్ని దృష్టిలో - మిగతా3లో



## భారతీయులందరికీ స్ఫూర్తి

### వెన్ను తట్టి అభినందించిన మోదీ

**న్యూఢిల్లీ/అమరావతి, స్వర్ణసాగరం**

భారత అంతరిక్ష పరిశోధనలకు పెద్దపీట వేసే ప్రధాని మోదీ దేశ గగన్‌యాన్ కలలను సాకారంచేసే భారత వ్యోమగామి శుభాంశు శుక్లాను కలిసిన వేళ ఆనందంలో మునిగిపోయారు. రష్యా, అమెరికా మొదలు ఇస్రో, నాసా దాకా అన్ని రకాల వ్యోమగామి శిక్షణా వ్యయాలను భరించిన భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రధాని మోదీని కలిసిన వేళ శుభాంశు శుక్లా సైతం ఒకింత ఉద్విగ్నానికి లోనయ్యారు. అంతరిక్షకేంద్రంలో తాను అనుభవించి, గడించిన అద్వితీయ అనుభూతిని, అనుభవాన్ని చిన్న పిల్లాడిలా ఎంతో ఉత్సాహంతో ప్రధాని మోదీకి పూసగుచ్చినట్లు వివరించారు. ఈ అపురూప ఘట్టానికి ఢిల్లీలోని లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని అధికార నివాసం వేదికైంది. జూన్ 25 నుంచి జూలై 15వ తేదీదాకా యాగ్జియం-4 మిషన్ తరఫున అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో గడిపిన భారత మొట్టమొదటి వ్యోమగామిగా చరిత్ర లిఖించాక తొలిసారిగా శుభాంశు - మిగతా2లో

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1596
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# భారతీయులందరికీ స్ఫూర్తి

-మొదటిపేజీ తరువాయి

శుక్లా ప్రధాని మోదీని సోమవారం కలిసి తన అనుభవాలను పంచుకున్నారు. "వ్యోమగామిగా మాత్రమే కాదు అవనికి ఆవల సైతం భారతీయులు తమ కలలను నెరవేర్చుకోగలరని నువ్వు నిరూపించావు. వాళ్లకు స్ఫూర్తిగా నిలిచావు"అని శుక్లాను మోదీ పొగిడారు. శుక్లా చెప్పిన ప్రతి విషయాన్ని మోదీ ఎంతో శ్రద్ధగా ఆలకించారు. భారత త్రివర్ణ పతాకాన్ని ఐఎస్ఎస్‌లో రెపరెపలాడించినందుకు శుభాంశును మోదీ మనసారా అభినందించారు. వ్యోమగామి ప్రత్యేక జాకెట్ ధరించి వచ్చిన శుభాంశు కలవగానే కరచాలనం చేసి మోదీ ఆయనను ఆత్మీయంగా హత్తుకున్నారు. శెభాష్ అంటూ భుజం తట్టారు. కొద్దిసేపు హాల్‌లో నడుస్తూ మాట్లాడారు. తర్వాత కూర్చుని శుక్లా సవివరంగా తన అంతరిక్ష యాత్ర వివరాలను మోదీకి తెలియజేశారు. ట్యాబ్‌లో పలు అంశాలను సోదాహరణంగా వివరించారు.

ఆ తర్వాత మోదీకి రెండు బహుమతులను బహూకరించారు. ఐఎస్ఎస్‌కు వెళ్లినప్పుడు తన వెంట తీసుకెళ్లి తిరుగుపయనం వేళ మళ్లీ వెంట తీసుకొచ్చిన



త్రివర్ణ పతాకాన్ని మోదీకి శుభాంశు బహూకరించారు. తర్వాత శుక్లాతో భేటీ వివరాలను ప్రధాని తన సామాజికమాధ్యమం 'ఎక్స్'ఖాతాలో పోస్ట్‌చేశారు. "శుభాంశు శుక్లాతో భేటీ అద్భుతంగా సాగింది. అంతరిక్షంలో ఉన్నప్పుడు ఆయన చేసిన ప్రయోగాలు మొదలు అక్కడి సహచరుల తోడ్పాటు, అక్కడి ప్రయోగాల సత్ఫలితాలు, శాస్త్ర, సాంకేతికతల పురోభివృద్ధి, భారత ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్ ప్రాజెక్ట్ వివరాలపై ఎన్నో విషయాలు నాతో పంచుకున్నారు. ఐఎస్ఎస్‌లో గడిపి, ఆయన చేసిన ప్రయోగాలతో శుక్లాను చూసి భారత్ గర్వపడుతోంది"అని మోదీ వ్యాఖ్యానించారు. శుక్లా ఐఎస్ఎస్‌లో ఉన్నప్పుడు జూన్ 29వ తేదీన మోదీతో వర్చువల్‌గా మాట్లాడారు. "ఐఎస్ఎస్‌లో గడిపిన ప్రతి క్షణాన్ని గుర్తుంచు కో. అక్కడి వాతావరణం, ప్రయోగశాల స్థితిగతులు, ప్రయోగాలు చేసే విధానం.. ఇలా ప్రతీది తర్వాత దేశీయంగా భారత్ చేపట్టే సొంత అంతరిక్ష ప్రయోగాలకు అక్కరకొస్తుంది"అని శుక్లాకు మోదీ సూచించడం తెల్సిందే. ఇదే విషయా న్ని శుక్లా రెండు వారాల క్రితం గుర్తుచేసుకున్నారు. "ఐఎస్ఎస్‌లో ఉన్నప్పుడు మోదీ నాకు ఇచ్చిన హోమ్‌వర్క్ నాకు బాగా గుర్తుంది. ఆ హోమ్‌వర్క్‌ను చాలా బాగా పూర్తిచేశా. ఐఎస్ఎస్‌లో నేను చేసిందంతా మళ్లీ ప్రధానికి చెప్పేందుకు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నా. ఐఎస్ఎస్‌లో నేను గడించిన అనుభవం మన గగన్‌యాన్ మిషన్‌కు ఎంత కీలకమో నాకు బాగా తెలుసు"అని శుక్లా గతంలో చెప్పారు.

# సీఈసీపై అభిశంసన?

దిల్లీ

బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై, 'ఓట్ల చోరీ'పై ఆందోళనను ముమ్మరం చేయడంతోపాటు కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్ష 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలు పావులు కదుపుతున్నాయి. ఈ విషయంపై చర్చించేందుకు ప్రతిపక్ష సభ్యులు సోమవారం రాజ్యసభలో విపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో సమావేశమయ్యారు. ఆదివారం మీడియాను ఉద్దేశించి మాట్లాడిన సీఈసీ ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు బదులివ్వడానికి బదులు ఏదేదో మాట్లాడారని పలు విపక్ష నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నట్లు సమాచారం. ఓట్ల చోరీపై పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు సీఈసీకి వ్యతిరేకంగా అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టాలని కొందరు ప్రతిపక్ష ఎంపీలు సూచించారు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో, అనుమానాలు నివృత్తి చేయడంలో ఎన్నికల కమిషన్ (ఈసీ) విఫలమైన దరిమిలా పోరాటాన్ని మరింత తీవ్రం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టే విషయం ఇంకా చర్చల దశలో ఉందని, ప్రతిపక్షాలు మళ్లీ సమావేశమై దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటాయని ఇండియా కూటమి వర్గాల సమాచారం.

**'పూర్తిగా విఫలమైన ఈసీ'**

ఎన్నికల సంఘం రాజ్యాంగం నిర్దేశించిన బాధ్యతల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఆరోపించాయి. భాజపా అధికార ప్రతినిధిలా మాట్లాడుతున్న సీఈసీపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు వెనకాడబోమని ఆ పార్టీలు స్పష్టం చేశాయి. కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్జేడీ, సీపీఎం, ఆమ్ ఆద్మీపార్టీ, శివసేన (యూబీటీ) పార్టీల ప్రతినిధులు సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించాలన్న నిబద్ధత కలిగిన అధికారుల నేతృత్వంలో ఎన్నికల సంఘం లేదని స్పష్టమైందని ఆ పార్టీల ప్రతినిధులు ఆరోపించారు.

**ఓట్ల చోరీకి ఎస్ఐఆర్ ఒక ఆయుధం: రాహుల్**

ఔరంగాబాద్: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ఓటు చౌర్యానికి ఒక 'సరికొత్త ఆయుధం' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం ఆరోపించారు. ఓటు చౌర్యాన్ని నిర్మూలించి 'ఒక ఓటరుకు, ఒక ఓటు' సూత్రాన్ని పరిరక్షిస్తామని అన్నారు. ఎలాంటి అవకతవకలు చేసినా ఈసీ మీద ఎవరూ ఎటువంటి చర్యలూ తీసుకోకుండా రక్షణ కల్పిస్తూ మోదీ ప్రభుత్వం 2023లో చట్టం తీసుకొచ్చిందని




రాహుల్ తన "ఓటర్ అధికార్ యాత్ర" సందర్భంగా పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌లో ఓటు కోల్పోయిన వారిలో బలహీన వర్గాలకు చెందినవారు, మహిళలు, మాజీ సైనికులు ఉన్నారని అన్నారు.

**ముందు సీఈసీ అఫిడవిట్ ఇవ్వాలి**

గయాజీ: ఎన్నికల సంఘం రూపొందించిన ఓటరు జాబితాలో ఎలాంటి అవకతవకలూ లేవని సుప్రీంకోర్టులో సీఈసీ ముందుగా అఫిడవిట్ దాఖలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఆ తర్వాత తామూ అవకతవకలపై ప్రమాణపత్రం దాఖలు చేస్తామని తెలిపింది. 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రారంభించాం కాబట్టి సీఈసీ విలేకరుల ముందుకు వచ్చి మాట్లాడారు. దీంతో ఎన్నికల ప్రధానాధికారి అంటూ ఒకరున్నారన్న విషయం దేశానికి తెలిసింది" అని కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేడా ఎద్దేవా చేశారు. ఎన్నికల కమిషన్ బీసీలకు చెందిన ఓట్లను తొలగించి భాజపాకు ప్రయోజనం కలిగిస్తోందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మౌర్య, పాల్, బఘేల్, రాథోడ్ వంటి సామాజిక వర్గాలకు చెందినవారి పేర్లను తొలగించి భాజపాకు ప్రయోజనం కలిగిస్తున్నారని ఆయన దిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

**రిటైరయ్యాక ఏ పదవీ చేపట్టబోనని హామీ ఇవ్వండి**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రిటైరయ్యాక ఎన్డీఏ ప్రభుత్వం అందించే ఎలాంటి పదవినీ చేపట్టబోనని అఫిడవిట్ ఇవ్వాలని బిహార్ శాసనసభలో ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా ఆదేశాల మేరకు జ్ఞానేశ్‌కుమార్ పనిచేస్తున్నారని ఆరోపించారు.

**అక్రమ చొరబాటుదార్లను రక్షించేందుకే**

ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు సమావేశాల నిర్వహణకు విఘాతం కలిగిస్తున్నాయని భాజపా ఆరోపించింది. అక్రమ చొరబాటు దారుల్ని రక్షించి వారి ఓట్లతో ఎన్నికలు గెలిచేందుకే ఎన్నికల సంఘం బిహార్‌లో చేపట్టిన ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ ప్రశ్నలు లేవనెత్తుతోందని భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా అన్నారు.


**తొలగించిన 65 లక్షల పేర్లు ప్రచురించిన ఈసీ**

పట్నా: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లోభాగంగా తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ సోమవారం బహిర్గతం చేసిందని అధికారులు వెల్లడించారు. జాబితాలో తమ పేర్లు లేనివారు ప్రచురిత జాబితా నుంచి అందుకు సంబంధించిన సమాచారం పొందవచ్చని బిహార్ ఎన్నికల ముఖ్య అధికారి వినోద్ సింగ్ గుంజియల్ అన్నారు. ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యను ఉపయోగించి ఈ సమాచారం పొందవచ్చన్నారు. జాబితాలో పేరు లేని వారు తమ పేరును చేర్చేందుకు ఆధార్ కాపీని సమర్పిస్తే సరిపోతుందని ఈసీ ఒక ప్రకటనలో తెలిపింది. అర్హులు సమర్పించిన పత్రాలను సంబంధిత ఓటరు నమోదు అధికారి (ఈఆర్ఓ) ఏడు రోజుల్లోగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తారని పేర్కొంది.

# ఉపరాష్ట్రపతి పదవికి ఇండియా అభ్యర్థి తిరుచీ శివ

న్యూఢిల్లీ

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తమిళనాడుకు చెందిన డీఎంకే రాజ్యసభ సభ్యుడు తిరుచీ శివను ఎంపికచేసినట్లు తెలిసింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నాయకత్వంలో జరిగే పక్షాల భేటీలో ఆయన పేరును ఖరారు చేస్తారని సమాచారం. అధికార ఎన్డీయే కూటమి ఉపరాష్ట్రపతి పదవికి ఇప్పటికే తమ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పేరును ఖరారుచేసిన విషయం తెలిసిందే. దక్షిణాదిలో, అందులోనూ తమిళనాడులో బలహీనంగా ఉన్న బీజేపీ ఆ రాష్ట్రం నుంచి అభ్యర్థిని ఎంపిక చేసింది. త్వరలో తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్డీయే వేసిన ఈ ఎత్తుకు ఇండియా కూటమి పై ఎత్తును వేయాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే శివ పేరు తెరపైకి వచ్చింది. రాధాకృష్ణన్ అభ్యర్థిత్వంతో ప్రాంతీయంగా తలెత్తే రాజకీయ సమస్యను దీనివల్ల అధిగమించవచ్చునని ఇండియా శిబిరం భావిస్తోంది. అలాగే.. తమిళనాడుకు చెందిన నేతను ఎంపిక చేయడం వల్ల దక్షిణాది రాష్ట్రాల నుంచి అదనపు మద్దతు పొందవచ్చుననేది ఒక ఆలోచన. బీజేపీయా మరొకటా అనేది పక్కనపెడితే తమిళనాడు నుంచి ఒకరు ఉపరాష్ట్రపతి అవుతున్నారంటే.. డీఎంకే సైతం వ్యతిరేకించడానికి ఉండదు. అదేగనుక తమ పార్టీ నేతే పోటీకి నిలబడితే ఈ సమస్య తలెత్తదని డీఎంకే, ఇతర విపక్ష పార్టీలు ఆలోచించినట్లు తెలిసింది. మరోవైపు, రాధాకృష్ణన్ అభ్యర్థిత్వం విషయంలో తమిళనాడులోని అధికార డీఎంకే కూటమిలో చీలిక తలెత్తింది. ఆయనకు మద్దతు ఇచ్చేది లేదని ఈ కూటమికి నాయకత్వం వహిస్తున్న డీఎంకే ఇప్పటికే తేల్చేయగా, భాగస్వామ్య పక్షం ఎమ్‌డీఎంకే మాత్రం రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపింది. కాగా, ఇండియా కూటమిలో ఉంటూ, ఎన్డీయే అభ్యర్థికి తాము ఎలా మద్దతు ఇస్తామని డీఎంకే అధికార ప్రతినిధి ఎలన్‌గోవన్



మీడియాను ప్రశ్నించారు. రాధాకృష్ణన్‌తో తమిళనాడుకు ప్రయోజనం ఏమీ ఉండబోదన్నారు.

## రూ.70 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

**రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



ఆగిరిపల్లి, మహానగర్

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆగిరిపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ చైర్మన్ గా పల్లగాని గంగాధర్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాలు గడపగడపకు చేరి నిరుపేద, మధ్య తరగతి ప్రజలు చిరునవ్వులు చిందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పి–4ను అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది జరిగిన అభివృద్ధి సంక్షేమం చూసి పులివెందుల ప్రజలు ఓట్లు వేసారన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తే నేడు పరిపాలన దక్షత గల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, సుపరిపాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ప్రగతిని,సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతోనే సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్నామని, మహిళలు ప్రయాణాలు చేస్తూ ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్ వేణు, టౌన్ అధ్యక్షుడు పి. నరసింహ, గ్రామ సర్పంచ్ చౌటపల్లి లక్ష్మీ కుమారి, వార్డు మెంబర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టర్బో ఫ్లెక్స్ శ్రేణితో వైర్లు, కేబుల్స్ విభాగంలోకి సూర్య రోష్ని




విజయవాడ

లైటింగ్, ఫ్యాన్లు, గృహోపకరణాలు, స్టీల్, పీవీసీ పైపుల్లో భారతదేశంలో అత్యంత విశ్వసనీయ పేర్లలో ఒకటైన సూర్య రోష్నీ, దాని కొత్త టర్బో ఫ్లెక్స్ శ్రేణిని ప్రారంభించడంతో వైర్లు, కేబుల్స్ విభాగంలోకి ప్రవేశించింది. ఆధునిక గృహాలు, వాణిజ్య సంస్థల కోసం రూపొందించిన భద్రత, మన్నిక, బహుముఖ ప్రజ్ఞ యొక్క శక్తివంతమైన కలయికతో విద్యుత్ పరికరాల మార్కెట్‌లో దాని స్థానాన్ని బలోపేతం చేస్తుంది. రెండు వేరియంట్లలో కొత్తగా ప్రవేశపెట్టబడిన వైర్లు పర్యావరణ అనుకూలత, ఉన్నతమైన భద్రతా లక్షణాలతో నిర్మించబడ్డాయి. నలుపు, ఎరుపు, నీలం, ఆకుపచ్చ, బూడిద, తెలుపు, పసుపు అనే ఏడు ప్రకాశవంతమైన రంగులలో అందుబాటులో ఉన్నాయి. ఈ వైర్లు నివాస, పారిశ్రామిక వైరింగ్ సెటప్‌లలో క్రియాత్మక భద్రత, సౌందర్య అమరిక రెండింటికీ పెరుగుతున్న డిమాండ్ ను తీరుస్తాయి. అధిక ఇన్సులేషన్ నిరోధకత లక్షణాలు ఈ వైర్లను మార్కెట్లలో భద్రత, స్థిరత్వం రెండింటినీ మరింతగా గుర్తించే విశ్వసనీయ ఎంపికగా చేస్తాయి.

## సోనీ ఇండియా నుంచి రెండో తరం యుఎల్టీ పవర్ సౌండ్ సిరీస్

విజయవాడ




సోనీ ఇండియా యుఎల్టీ పవర్ సౌండ్ సిరీస్ రెండవ తరం శ్రేణిని విడుదల చేసింది. కొత్త శ్రేణిలో వైర్‌లెస్ పార్టీ స్పీకర్లు యుఎల్టీ టవర్ 9, యుఎల్టీ టవర్ 9ఏసీ, వైర్‌లెస్ బ్లూటూత్ స్పీకర్లు యుఎల్టీ ఫీల్డ్ 5, యుఎల్టీ ఫీల్డ్ 3, వైర్‌లెస్ డ్యూయల్ మైక్, యుఎల్టీ మైక్1 ఉన్నాయి. ఈ సిరీస్‌లోని అన్ని స్పీకర్లు శక్తివంతమైన బాస్ కోసం యుఎల్టీ బటన్‌ను కలిగి ఉంటాయి. ఒకటి లేదా రెండు వేర్వేరు సౌండ్ మోడ్‌లతో సంగీతాన్ని మెరుగుపరచడం ద్వారా సిగ్నేచర్ సౌండ్ క్వాలిటీని అందిస్తాయి. యుఎల్టీ పవర్ సౌండ్ కింద కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం పట్ల సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్ మాట్లాడుతూ, శక్తివంతమైన బాస్, నిజంగా లీనమయ్యే ధ్వనిని ఇవి అందిస్తాయని అన్నారు.
%ళ11:05 ్రావీ, 8/18/2025రి జీుస్త్రుఒవంష్ట వీ2: ఏఏఏఏఏఏఏ

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నాం

**ఎన్ఎస్ఈ ఇండియా లిమిటెడ్ ఎండీ, సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్**

విజయవాడ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆశిష్‌కుమార్ చౌహాన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. "మన దేశ ప్రయాణాన్ని తీర్చిదిద్దిన విలువలు, సంకల్పాన్ని మనం గర్వంగా జరుపుకుంటున్నాం. భారతదేశం 79 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, వృద్ధి, ఆవిష్కరణ, అందరికీ మెరుగైన భవిష్యత్తుకు కట్టుబడి, ప్రపంచవ్యాప్తంగా మన ఉనికిని మరింత విస్తరించుకుంటూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు కొనసాగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

# వణుకుతున్న ఉత్తరాంధ్ర

-మొదటిపేజీ తరువాయి

ఉదయం వరకూ 24 గంటల వ్యవధిలో అల్లూరి జిల్లా పాడేరులో అత్యధికంగా 16.1 సెం.మీ. వర్షం కురిసింది. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో 15.5, మాడుగుల, కె.కోటపాడులో 15 సెం.మీ. చొప్పున వర్షం పడింది. విశాఖ జిల్లావ్యాప్తంగా సగటున 24 గంటల వ్యవధిలో 12.5 సెం.మీ., అనకాపల్లి జిల్లాలో సగటున 10.7 సెం.మీ. వర్షం కురిసింది. విజయనగరం జిల్లాలో 5.8, అల్లూరి జిల్లాలో 5.1, శ్రీకాకుళం జిల్లాలో 4.4, కాకినాడ జిల్లాలో 4 సెం.మీ. సగటు వర్షపాతం నమోదైంది.

**అల్లూరి జిల్లా అతలాకుతలం**

చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. అల్లూరి జిల్లాలో వాగులు పొంగుతుండటంతో పలుచోట్ల రహదారుల పైకి వరదనీరు చేరుతోంది. కూనవరం మండలంలో కొండ్రాజుపేట కాజ్‌వే పైకి నీరు చేరడంతో 7 గ్రామాలకు, వీఆర్‌పురం మండలంలో అన్నవరం వాగు కాజ్‌వే కూలిపోవడంతో 42 గ్రామాలకు, చింతరేగుపల్లి వద్ద వరదనీరు రహదారిపై ప్రవహిస్తుండడంతో 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు మండలంలో కుయిగూరువాగు పొంగి వరద నీరు ఆంధ్రా%-%ఒడిశా జాతీయ రహదారి%-%326పై ప్రవహిస్తుండడంతో ఆంధ్రా నుంచి ఒడిశాకు రాకపోకలు స్తంభించాయి. సోకిలేరు, జల్లివారిగూడెం, చంద్రవంక, చీకటివాగులు సైతం పొంగడంతో చింతూరు మండలంలో 16 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలుచోట్ల చిన్న వంతెనలు కొట్టుకుపోయాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసరాలు భారీ వర్షంతో జలమయమయ్యాయి.

**1.83 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం**

గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమ గోదావరితో పాటు 14 జిల్లాల్లోని 828 గ్రామాల్లో 1.83 లక్షల ఎకరాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి. 1.50 లక్షల ఎకరాల్లో వరి, 20 వేల ఎకరాల్లో పత్తి, 5 వేల ఎకరాల్లో మొక్కజొన్న, సజ్జలు, కందులు, వేరుశనగ, పెసలు, మినుము పంటలు ముంపుబారిన పడ్డాయి. జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా గుంటూరు జిల్లాలో 72 వేల ఎకరాలు,



బాపట్ల జిల్లా పరిధిలో 41 వేల ఎకరాలు, పశ్చిమ గోదావరిలో 19 వేల ఎకరాలు, కృష్ణాలో 17 వేల ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 12 వేల ఎకరాలు ముంపునకు గురైనట్టు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మిగిలిన జిల్లాల్లో 22 వేల ఎకరాల్లోని పంటలకు నష్టం వాటిల్లింది. కాగా, భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని సీఎస్ కె.విజయానంద్‌తో సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

**నేడు తీరం దాటనున్న వాయుగుండం**

బంగాళాఖాతంలో విశాఖకు సమీపాన ఏర్పడిన అల్పపీడనం రాష్ట్రం నుంచి దూరంగా కదిలి వెళ్లింది. ప్రస్తుతం ఒడిశాకు సమీపంలో కేంద్రీకృతమై ఉంది. దక్షిణ ఒడిశా సమీపంలో తీవ్ర అల్పపీడనంగా మారి.. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు ఆగ్నేయంగా 38 కి.మీ. దూరంలో, కళింగపట్నానికి ఈశాన్యంగా 110 కి.మీ. దూరంలో కొనసాగుతోంది. మంగళవారం వేకువజామున మధ్యాహ్నం గోపాల్‌పూర్ వద్ద తీరం దాటే అవకాశాలున్నాయి. కాగా.. కోస్తాంధ్ర, దక్షిణ ఒడిశా మీదుగా కొనసాగుతున్న రుతుపవన ద్రోణి ప్రభావంతో బుధవారం మధ్యాహ్నం వరకూ కోస్తా, రాయలసీమల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గాలుల తీవ్రత గంటకు 50 నుంచి 60 కి.మీ. వేగంతో ఉంటుందని, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు బుధవారం వరకు వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు.

**24న మరో అల్పపీడనం!**

ప్రస్తుత తీవ్ర అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం ఈ నెల 24వ తేదీ నాటికి అల్పపీడనంగా మారే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. కోస్తాంధ్ర తీరాలకు సమీపంలో ఇది ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆ సమయంలో మళ్లీ వర్షాలు పుంజుకుంటాయని భావిస్తున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. విదేశాంగ మంత్రి జైశంకర్.. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురీ.. షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణా శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్.. రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో వరుస భేటీలు నిర్వహించారు. కేంద్రం నుంచి అందాల్సిన సహకారం, అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ బృందం సింగపూర్‌లో పర్యటించిందని, వివిధ రంగాల్లో రాష్ట్రాభివృద్ధికి ఆ దేశ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి వివరించారు. పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం, రాజధాని అమరావతి పనులు మళ్లీ పట్టాలెక్కాయని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తొలిసారిగా పార్లమెంటు ప్రాంగణంలోని టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయాన్ని లోకేశ్ సందర్శించారు. ఆయన్ను పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, టీడీపీ, జనసేన ఎంపీలు ఘనంగా సత్కరించారు. అలాగే నిర్మలా సీతారామన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఉదారంగా ఆర్థిక సాయం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కూడా లోకేశ్ కలిశారు. రాష్ట్రంలో జీడి, మామిడి, మిర్చి బోర్డులు ఏర్పాటుచేయాలని కోరారు.

**ముమ్మరంగా సాగు పనులు..**

ఖరీఫ్‌లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, యూరియా కొరత ఉందని, వెంటనే కేటాయించాలని నడ్డాను లోకేశ్ విజ్ఞప్తి చేశారు. నడ్డా సానుకూలంగా స్పందించారు. బుధవారం (21వ తేదీ) నాటికి 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక పరిశ్రమల అభివృద్ధి, యువతకు ఉపాధి కోసం ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు సహకరించాలని లోకేశ్ కోరారు. విశాఖ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయాలని, ఇందుకు వందెకరాల భూమి సిద్ధంగా ఉందన్నారు.

**వలస వెళ్లే కార్మికుల సంక్షేమానికి బీమా..**

విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డేటా సిటీ ఏర్పాటుకు సహకరించాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను లోకేశ్ కోరారు. 'సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10 లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8 లక్షలు, ఐరోపా దేశాల్లో 4 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవం కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించండి. ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏపీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. వలస కార్మికులకు ఓవర్సీస్ శిక్షణ, మైగ్రేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్‌ట్రాక్ అనుమతులు, నిధులు ఇవ్వండి. యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి డేటా షేరింగ్‌కు సహకరించండి' అని కోరారు.

**జలరవాణాకు సహకరించండి..**

మారిటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జల రవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కేంద్ర మంత్రి సోనోవాల్‌ను లోకేశ్ కోరారు. రాష్ట్ర విభజన చట్టం కింద హామీ ఇచ్చిన దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు 2వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, పోర్టు అనుబంధ రంగాల్లో రూ.26 వేల కోట్ల పెట్టుబడులతో ఐదు వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, 30 వేల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని వివరించారు. సాగర్‌మాలలో రాష్ట్రంలో రూ.1.14 లక్షల కోట్ల విలువైన 110 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ యాంకరేజ్ పోర్టుల్లో వార్ఫులు, స్లిప్‌వేల అప్‌గ్రేడ్, జీవవైవిధ్యం కోసం రూ.200 కోట్లు మంజూరు చేయాలని కోరారు. గోదావరి-కృష్ణా నదులపై కొత్త జలరవాణా మార్గాలు, కార్గో టెర్మినల్స్, ఫ్లోటింగ్ జెట్టీల అభివృద్ధికి రూ.127.5 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**క్వాంటమ్ వ్యాలీకి ఆర్థిక సాయం..**

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, క్వాంటమ్ ఆవిష్కరణల్లో ముందున్న ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందించాలని మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను లోకేశ్ కోరారు. రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మొట్టమొదటి జాతీయస్థాయి క్వాంటమ్ క్లస్టర్‌గా అమరావతి క్వాంటమ్ వ్యాలీ పార్కుకు, రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌కు నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. క్వాంటమ్ వ్యాలీకి రూ.1,000 కోట్లు, రతన్ టాటా హబ్‌కు రూ.300 కోట్లు సాయం అందించాలని కోరారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ర్యాపిడ్ టెక్ ఇంక్యుబేషన్, క్వాంటమ్, బయోటెక్, గ్రీన్ టెక్నాలజీ రంగాల్లో ఎమ్ఎస్ఎంఈల ప్రోత్సాహానికి కేంద్ర మంత్రి అంగీకరించారు.

**సత్వరమే రిఫైనరీ కార్యకలాపాలు**

రాష్ట్రంలో బీపీసీఎల్ సంస్థ నిర్మించే రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ త్వరితగతిన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సహకరించాలని పెట్రోలియం మంత్రి పురీని లోకేశ్ కోరారు. ఈ ఏడాది చివరికి బీపీసీఎల్ రిఫైనరీని ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తున్నామని, కేంద్రం తన వంతుగా ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేసేందుకు తోడ్పాటునివ్వాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో దీపం-2 పథకం కింద బీపీఎల్ కుటుంబాలకు ప్రతిఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లను అందజేస్తున్నామని, దీనిని ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై)తో అనుసంధానం చేయాలని కోరారు.

**రాధాకృష్ణన్ క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు: లోకేశ్**

ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు రాష్ట్ర మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఢిల్లీలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసిన అనుభవం రాబోయే రోజుల్లో దేశానికి సమర్థ సేవలు అందించడానికి ఆయనకు ఉపకరిస్తుందన్నారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరైన రాధాకృష్ణన్ తమలాంటి కొత్తతరానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ ఎంపీలు ఉన్నారు.

**హైదరాబాద్-గొల్లపూడి ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించండి**

విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు-మచిలీపట్నం నడుమ ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని గడ్కరీని లోకేశ్ అభ్యర్థించారు. 'హైదరాబాద్-అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్‌హెచ్-65 జాతీయ రహదారిది కీలక పాత్ర. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్-గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా డీపీఆర్‌లో చేర్చండి. విజయవాడలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకరించండి. ఎన్ హెచ్-16 వెంబడి విశాఖలో 20 కిమీ, విజయవాడలో 14.7 కిమీ మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్ల కోసం నాగపూర్ మోడల్‌లో అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేశాం. కర్నూలు-ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు మధ్య ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు-ఎన్‌హెచ్ 216 మధ్య దక్షిణ రహదారి, కాణిపాకం వినాయక దేవాలయం లింక్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టండి. బెంగళూరు-చెన్నై రహదారికి నేరుగా కనెక్టివిటీ కోసం రూ.3 వేల కోట్లతో కుప్పం-హోసూరు-బెంగళూరు మధ్య 56 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయండి' అని

## విషం చిమ్మడమే వైకాపా సిద్ధాంతం

-మొదటిపేజీ తరువాయి

పెట్టుకొని నాయకులు మరింత క్రమశిక్షణతో మెలగాలి. మీ వ్యవహారశైలితో ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తేవద్దు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో నామినేషన్ స్వీకరణ నుంచి పోలింగ్ వరకు అన్ని వ్యవస్థలు చట్టబద్ధంగా పనిచేశాయి. అందుకే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికైనా కూటమి అభ్యర్థులు ఇలాగే గెలవాలి. ప్రజల అవసరాలు తీర్చి, వారితో మమేకమైతే ఇది సుసాధ్యం' అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**ముఖాముఖి మాట్లాడుతున్నా.. పొరపాట్లు చెబుతున్నా**

'ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో ముఖాముఖి మాట్లాడుతున్నాను. స్థానిక పరిస్థితులు, మంచిచెడులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను చర్చిస్తున్నా. పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలి. ప్రజలు మన మీద పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా పనితీరు ఉండాలి. సంస్థాగత కమిటీల్ని ఈ నెల చివరి నాటికి పూర్తి చేయండి' అని చంద్రబాబు తెలిపారు.

**త్వరలోనే మిగతా నామినేటెడ్ పదవులు**

'కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం చేయడానికి చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతమయింది. 1.24 కోట్ల కుటుంబాల్ని కలిశాం. నాయకులు ఏ గ్రామానికి, ఏ సమయంలో వెళ్లారో కూడా ఆధునిక సాంకేతికత ద్వారా తెలుసుకున్నాం. ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూలత ఉంది. త్వరలోనే మిగతా నామినేటెడ్ పోస్టుల్నీ భర్తీ చేస్తాం. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని గౌరవిస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## మేమిచ్చిన నోటీసులే తీసుకోరా..?

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించింది. ఏడు రోజుల పాటు ఎస్ఐ వరుసగా విధులకు హాజరు కాలేదంటే నమ్మలేకున్నామని పేర్కొంది. మరో అవకాశం ఇస్తున్నామని, నోటీసులు తీసుకోవాలని, లేకుంటే తాము విచారణ కొనసాగిస్తామని తేల్చి చెప్పింది. ఈ కేసులో ఎస్ఐ మోహన్ కౌంటర్ దాఖలు చేశారా? లేదా? అన్న దాంతో సంబంధం లేకుండా విచారణ జరుపుతామని తెలిపింది. పూర్తి వివరాల సమర్పణకు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) విష్ణుతేజ సమయం కోరారు. దీంతో హైకోర్టు తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్‌ల ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**జల్లా సుదర్శన్‌రెడ్డి నిర్బంధంపై పిటిషన్..**

తన భర్త, ఉమ్మడి కడప జిల్లా గాలివీడు మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని, అందువల్ల అతన్ని కోర్టు ముందు హాజరుపరిచేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జల్లా అరుణ గత ఏడాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి, ఎస్ఐ మోహన్‌పై పలు ఆరోపణలు చేశారు. తన భర్త చొక్కా పట్టుకుని లాక్కెళ్లారని అరుణ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు, కొండారెడ్డి, మోహన్‌లను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేర్చింది. అనంతరం వారికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ వ్యాజ్యాలపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరిపిన జస్టిస్ రఘునందన్‌రావు ధర్మాసనం తాజాగా సోమవారం విచారణ సందర్భంగా ఎస్ఐ మోహన్‌పై ఘాటు వ్యాఖ్యలు చేసింది.

## అమరావతి నిర్మాణంలో మరో దేశం

విజయవాడ

అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడు మీద ఉంది. 2028 నాటికి రాజధానికి ఒక రూపం తేవాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోక ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరుతూ.. ఆ మధ్య సీఎం చంద్రబాబు, ఇతర మంత్రులు సింగపూర్ పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ఓ దేశం ముందుకు వచ్చింది.ఐదు రోజుల పర్యటన నిమిత్తం సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ దేశమంత్రులతో సైతం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. మంత్రి టాన్ సి లంగ్ తో చంద్రబాబు స్వయంగా భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణంలో భాగం కావాలని కోరారు. దీనికి ఆయన అంగీకరించలేదంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అనూహ్యంగా మరో దేశం అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. సింగపూర్ కు బదులుగా వియత్నం ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమరావతిలో రెండు వేల ఎకరాల్లో స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేసేందుకు వియత్నం ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.నవ నగరాల్లో అమరావతిని నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందులో భాగంగా స్టార్టప్ ఏరియాను(ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు చంద్రబాబు. దానిని అభివృద్ధి చేయడం ద్వారా అమరావతికి ఒక తుది రూపం తీసుకురావాలని భావిస్తున్నారు. గతంలో ఆ బాధ్యతను సింగపూర్ కు అప్పగించారు. అయితే 2019లో ప్రభుత్వం మారడం.. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాజధానుల వైపు మొగ్గు చూపిన నేపథ్యంలో దానికి బ్రేక్ పడింది. అప్పట్లో సింగపూర్, సి ఆర్ డి ఏ మధ్య 1679 ఎకరాల స్టార్టప్ ఏరియా అభివృద్ధికి ఒప్పందం కుదిరింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులను దారుణంగా అవమానించింది. రకరకాలుగా అమరావతిపై విషం చిమ్మింది. ఇప్పుడు కూడా చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటన నేపథ్యంలో విపరీతమైన మెయిల్స్ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి తరుణంలో వియత్నం ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో పాలు పంచుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## అనంతలో ఏం జరుగుతోంది

అనంతపురం

ప్రముఖ తెలుగు నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ బూతులు తిట్టినట్టు ఒక ఆడియో ఉదయం నుంచి వైరల్ అవుతున్నది.. జూనియర్ ఎన్టీఆర్ పై వెంకటేశ్వర ప్రసాద్ అనుచితంగా వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో, సినీ వర్గాల్లో సంచలనం కలిగించాయి. వెంకటేశ్వర ప్రసాద్ ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడం వెనుక ఎవరైనా ఉన్నారా అనే చర్చ కూడా మొదలైంది. వాస్తవానికి జూనియర్ ఎన్టీఆర్ కు, వెంకటేశ్వర ప్రసాద్ కు ఎటువంటి వివాదాలు లేవు. అయినప్పటికీ ఆయన జూనియర్ ఎన్టీఆర్ ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు ఎలా చేశారంటూ అభిమానులు మండిపడుతున్నారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో ప్రకారం.. వెంకటేశ్వర ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పై అసభ్యమైన పదజాలం ఉపయోగించారు. ఆయన సినిమాలను ఆడ నిచ్చేది లేదని హెచ్చరించారు. బాబు కుమారుడికి హరికృష్ణ కుమారుడు వ్యతిరేకంగా ఉన్నారని.. అందువల్లే ఆయన చిత్రాలను బహిష్కరించాల్సి ఉంటుందని వెంకటేశ్వర ప్రసాద్ స్పష్టం చేశారు వార్ 2 సినిమా ప్రదర్శనను అనంతపురంలో నిలిపివేస్తామని హెచ్చరించారు.. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. వీటిని ఎన్టీఆర్ అభిమానులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. అనంతపురం కు చెందిన ధనుంజయ నాయుడుతో మాట్లాడుతూ వెంకటేశ్వర ప్రసాద్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. సినిమా ప్రదర్శనకు ధనుంజయ నాయుడు వెంకటేశ్వర ప్రసాద్ ను ఆహ్వానించినప్పటికీ ఆయన రాలేదు. పైగా మరింత ఆగ్రహంతో జూనియర్ ఎన్టీఆర్ పై దూషణలు చేశారని తెలుస్తోంది. ఎమ్మెల్యే మాట్లాడిన ఈ ఆడియో సంభాషణ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## దళారులకు సీఐ వార్నింగ్



స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులను తప్పుదోవ పట్టిస్తూ అందిన కాడికి దోచుకోవడమే కాకుండా ఆలయ విధులకు ఆటంకం కలిగిస్తున్న పలువురు దళారులను సోమవారం వన్టౌన్ సిఐ అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోసారి ఆలయంలో కనిపిస్తే, భక్తులను మోసగిస్తే క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి వద్ద బైండోవర్ చేసి మొదటి తప్పు కింద వదిలిపెట్టారు.

**డీజే నిర్వాహకులకూ వార్నింగ్** : పట్టణంలో ఉన్న డీజే సౌండ్ నిర్వాహకులకు సిఐ గోపి ముందస్తు వార్నింగ్ ఇచ్చారు. రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పరిధిలో దాటి డిజె సౌండ్స్ పెడితే న్యూసెన్స్ చట్టం కింద కేసులు పెడతామని హెచ్చరించారు.

### కాణిపాకం బ్రహ్మోత్సవాలకు

## ముఖ్యమంత్రికి ఆహ్వానం



**స్వర్ణసాగరం కాణిపాకం, ఆగస్టు 18**

కాణిపాక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు 2025 సంవత్సరం ఆహ్వాన పత్రికలను మరియు బుక్లెట్లను విజయవాడ లోని సచివాలయం నందు ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు, ఆవిష్కరించడం జరిగింది, శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను శేషవస్త్రాన్ని చిత్రపటాన్ని అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, మరియు దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ , అందజేయడం జరిగింది, ముఖ్యమంత్రివర్యులు దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు పూజలు, తదితర అంశాలపై ఎమ్మెల్యే, కమీషనర్ తో చర్చించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ ధనుంజయ, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర, అర్చకులు, వేద పండితులు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సింహాచల కండ్రిగ రిజర్వ్ ఫారెస్ట్‌లో

# దళితులకు న్యాయం జరిగేనా..!

**దళితులపై చిన్న చూపు చూస్తున్న రెవెన్యూ అధికారులు**

**రైతులకు ప్రత్యామ్నాయం చూపుతారా...?**

స్వర్ణసాగరం - శ్రీకాళహస్తి

సింహాచలకండ్రిగ రిజర్వు ఫారెస్ట్ వివాదంలో దళితులకు న్యాయం జరిగేనా..! 1977లో అప్పట్లో దళిత రైతులకు పట్టాల మంజూరు చేశారు. అప్పట్లో రెవిన్యూ అధికారులు ఇచ్చిన పట్టాలను చేతిలో పెట్టుకుని ఫారెస్ట్ అధికారులతో పోరాడుతూనే ఉన్నారు. ఈరెవిన్యూ అధికారులు పట్టాలిచ్చారు కానీ భూమి చూపించడం మరిచారు...వారికి భూమి చూపించకుండా ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. అప్పటినుంచి ఫారెస్ట్ అధికారులతో పోరాడి ప్రస్తుతం వారిలో కొంతమంది కూడా మృతి చెందారు. ఇప్పటికైనా ఈ చంద్రన్న ప్రభుత్వంలోనైనా దళితులకు న్యాయం జరిగేనా అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..



**దళితులపై చిన్న చూపు చూస్తున్న రెవెన్యూ అధికారులు**

సింహాచల కండ్రిగ దళితులపైన రెవెన్యూ అధికారులు చవితి ప్రేమ చూపిస్తున్నారు.. ఓ అధికారి పట్టాలిస్తాడు.. మరో అధికారి రద్దు చేస్తారు.. ఇలా ఒకసారి కాదండోయ్ . రెండుసార్లు దళితులను మోసం చేశారు. ఇదంతా చూస్తుంటే మా గ్రామం పై కక్ష సాధింపుల్లో చర్యలుగానే అనిపిస్తుంది అని పలువుల చర్చించుకుంటున్నారు.

1977లో రైతులకు పట్టాలిచ్చారు అయితే ఆ పట్టాలను 1978లో రద్దు చేశారు.. మరల దళితులపై ప్రేమ వెలక పోసి 1998లో సెప్టెంబర్ 23వ తారీఖున మళ్లీ అదే గ్రామస్తులకు అప్పటి తాసిల్దార్ సర్దార్ భాష 89 మందికి పట్టాలిచ్చారు. అయితే 2017లో అప్పటి తాసిల్దార్ చంద్ర మోహన్ ఈ భూములు క్యాన్సిలేషన్ కి ఉన్నతాధికారులకు ప్రపోజల్ పంపించారంట... అప్పటినుంచి ఇప్పటివరకు ఆ గ్రామస్తులకి ఫారెస్ట్ అధికారులకి మధ్య వివాదం జరుగుతూ నే ఉంది.. ఈ రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప దళిత రైతుల సమస్యను పరిష్కరించిన పాపాన పోలేదు. 2016లో రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే చేశామని అంటున్నారు. అయితే అప్పటినుంచి ఆ భూమి ఎవరిదని నీకు తెలుసు లేదు.. ఫారెస్ట్ అధికారులైతే జీవో నెంబర్ 936, 1970లో అటవీ సంరక్షణ చట్టం ప్రకారం ఇనగలూరు లోని సింహాచల కండ్రిగ భూములు బ్లాక్ నెంబర్ ఒకటి, సర్వే నంబర్ 192 లో ఉన్న భూములు మావే అంటున్నారు.

అయితే 1978లోనే బ్లాక్ నెంబర్ వన్ లో 335 నుంచి 347 వరకు 349 నుంచి 358 వరకు సర్వే నెంబర్లను రద్దు చేశారని సమాచారం.. ఇది తెలిసి కూడా 1998లో మళ్లీ రెవెన్యూ అధికారులు దళితులకు పట్టాలు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని పలువురు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.

**పోడు భూమి చట్టం ఈ రైతులకు వర్తించెనా....!**

రెవిన్యూ అధికారులు దళితులపై ప్రేమ చూపి ఉంటే పోడుభూమి చట్టం ప్రకారం ఆ రైతులకు న్యాయం జరిగేది ఒక నిరుపేద కుటుంబం మూడు తరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటూ ఉంటే... లేదా.. 75 సంవత్సరాల వాళ్ళు అనుభవం లో ఉంటే... ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం.. పోడు భూమి చట్టాన్ని ఉపయోగించి వారు ఆ భూమిని దున్నుకునేవారు.. ఆ పని కూడా చేయలేకపోయింది...

రెవెన్యూ, అటవీశాఖ అధికారుల మధ్య సోమవారం సుదీర్ఘ చర్చలు జరిగాయి. అటవీ, రెవెన్యూ భూముల పరిధిపై అధికారులు రికార్డులు సరిపోల్చి చూశారు. 1978లోనే ఆ భూములు రిజర్వ్ ఫారెస్ట్ కింద కేటాయించడంతో రైతులకిచ్చిన పట్టాలు చెల్లవంటూ అటవీ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులకు తేల్చి చెప్పారు. అంతేకాకుండా 2016లో హైకోర్టు ఆదేశాల మేరకు ఇరు శాఖల సంయుక్త సర్వేలో కూడా ఆ విషయం తేటతెల్లమైందనీ, రైతుల విషయంలో జరిగిన తప్పిదం పట్ల రెవెన్యూ అధికారులే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో బ్లాక్ నెంబర్ 1, 192లలో ఉన్న వెయ్యి ఎకరాల భూమిపై



సమగ్ర సర్వే చేయాలని, రిజర్వ్ ఫారెస్ట్ భూమిని మినహాయించి, అదనపు భూమి ఉంటే బాధిత దళిత రైతులకు పంపిణీ చేసేందుకు రెవెన్యూ అధికారులు ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

**ఇలా చేస్తే ఆ రైతులకు న్యాయం జరుగుతుందేమో...!**

1978లో బ్లాక్ నెంబర్ వన్ లో కొంత భూమిని రద్దు చేశారు అయితే ఫారెస్ట్ కు ఆనుకొని పడమర 320 నుంచి 329 వరకు 330,333, 348 359,360 సర్వే నెంబర్లలో పట్టాలిచ్చారు. తూర్పున 361 నుంచి 364, 463,479 సర్వే నెంబర్లలో పట్టాలిచ్చారు. ఈ సర్వే నెంబర్లలో బ్లాక్ నెంబర్ 1లో మొత్తం 980 ఎకరాలు భూమి ఉంది. ఈ మొత్తాన్ని సర్వే చేస్తే ఏదో కొంత భూమి మిగలవచ్చని సమాచారం ఆ భూమిని ఆ నిరుపేదలకి ఇచ్చే అవకాశం ఉందా...ఈ నెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ ఎదుట సింహాచలకండ్రిగ రిజర్వ్ ఫారెస్ట్ వివాదంపై ఇరు శాఖల అధికారులు సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూడా హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. ఆ సమావేశం సందర్భంగా సింహాచలకండ్రిగ రిజర్వ్ ఫారెస్ట్ భూ వివాదానికి, దళిత రైతులకు ఓ పరిష్కారం దొరికే అవకాశం ఉంటుందో లేదో చూడాలి మరి.

# 'తుడా' కోసం భూసేకరణ.. అడ్డుకుంటున్న రైతులు





స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

పరిశ్రమలు..పట్టణాభివృద్ధి..ఉపాధి కల్పనకు భూములు అవసరమే. కానీ వాటి ఏర్పాటుకు రైతుల నుంచి భూములు తీసుకోవాల్సి వచ్చినప్పుడు వారి అంతరంగాన్ని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు ముందే తెలుసుకోవాలి. రైతులతో చర్చించాలి. వారిలో ఆందోళనలు తొలగించాలి. వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలి. ఇవేమీ లేకుండానే.. మాటమాత్రమైనా చెప్పకుండానే తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చింతలపాలెం ప్రాంతంలో తుడా అభివృద్ధి కోసం అధికారులు భూసేకరణ చేపట్టేశారు. మూడు కార్లు పండే పచ్చని పొలాలను తుడాకు అప్పనంగా అప్పగించేందుకు సిద్ధమైపోయారు. ఓ ప్రజా ప్రతినిధి కనుసన్నల్లో ఇదంతా జరిగిపోతోంది. ఆదిలోనే విషయం తెలుసుకున్న చింతలపాలెం గ్రామస్తులు అధికారులపై తిరగబడ్డారు.



**'తుడా' లాభాల వేట!**

చింతలపాలెం రెవెన్యూ సర్వే నంబర్ 10, 13, 322, 323 లలో 25 మంది రైతుల నుంచి సుమారు 100 ఎకరాల భూమిని తుడా కోసం సేకరించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. చింతలపాలెంలోనే తుడా కోసం సేకరిస్తున్న లే అవుట్ ఎదురుగా డీఆర్డీఏ భవనాలు నిర్మిస్తుండటం, సమీపం లోనే టీటీడీ ఉద్యోగులకు కేటాయించిన 400 ఎకరాల భూములు ఉండడంతో తుడా కన్ను పడింది. ఈ ప్రాంతాన్ని ప్లాట్లు వేసి అమ్మేస్తే భారీగా ఆదాయాన్ని ఆర్జించవచ్చన్నది తుడా లక్ష్యం కావచ్చు. పైగా తిరుపతి ప్రాంతంలో భూములు లేకపోవడం, ఏర్పేడు మండలం తుడా లే-అవుట్లకు అనుకూలంగా ఉండడంతో అధికారులు చాప కింద నీరులా భూసేకరణకు దిగుతున్నారు. ఇటీవల తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి శ్రీకాళహస్తి పర్యటనకు వచ్చి స్థానిక ఎమ్మెల్యేతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఆ చర్చల సారాంశం చింతలపాలెం భూసేకరణ కూడా ఒకటిని చర్చించుకుంటున్నారు. భవిష్యత్తులో మరిన్ని తుడా లే-అవుట్లు శ్రీకాళహస్తి ప్రాంతంలో పురుడు పోసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. అయితే తుడా లాభాల కోసం భూమిని నమ్ముకున్న రైతుల పొట్ట కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ఈ భూమే ఆధారం: గుర్రం వెంకటేష్, రైతు చింతలపాలెం**

మాది నిరు పేద కుటుంబం. తాతల కాలం నుంచి సంక్రమించిన 1.50 ఎకరాల ప్రభుత్వ భూమిలో మూడు కార్లు పంటలు పండించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. ఇప్పుడు చెప్పా పట్టకుండా భూమిని లాక్కోవాలని చూస్తున్నారు. రోడ్డున పడేయాలని చూస్తున్నారు.

**దండోరాతో తెలిసింది: రైతులు**

మా భూమిలో అన్ని పంటలు పండుతాయి. సాగునీటి సౌకర్యం ఉంది. మా భూములను తుడా వారు తీసుకుంటున్న సంగతి ఎవరికీ తెలియదు. ఆదివారం రాత్రి దండోరా వేయడంతో విషయం తెలిసొచ్చింది. బంగారం పండే భూములను ప్లాట్ల కోసం లాక్కోవడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.

**వీసీ ఆదేశాల మేరకే: భార్గవి రెడ్డి, తహశీల్దార్, ఏర్పేడు మండలం**

చింతలపాలెంలోని పలు సర్వే నెంబర్లలో తుడాకు అనుకూలమైన భూమిని గుర్తించాలని వీసీ నుంచి ఆదేశాలు వచ్చాయి. ఆ మేరకు రైతులు తమ వద్ద ఉన్న పాసుపుస్తకాలు, ఆధారాలు చూపెట్టాలని దండోరా వేయించాం. భూ సేకరణ ప్రక్రియ ప్రాథమిక దశలోనే ఉంది. రైతుల అభిప్రాయాలను ఉన్నతాధికారులకు పంపుతాం.

తుడా అభివృద్ధి కోసం భూములు ఇచ్చేదే లేదని చింతలపాలెం రైతులు తెగేసి చెప్పారు. ఏర్పేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఎం నేతలతో కలసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ రైతులకు ఇష్టం లేకుండా.. మాటమాత్రమైన చెప్పకుండా రెవెన్యూ అధికారులు బలవంతపు భూసేకరణ చేయడం దుర్మార్గమని అన్నారు. తుడా లాభాల కోసం రైతుల జీవితాలు పణంగా పెట్టొద్దని.. రోడ్లపైకి లాగొద్దని సూచించారు. గతంలో పరిశ్రమల కోసం.. ప్రభుత్వ అవసరాల కోసం భూములిచ్చిన రైతుల పరిస్థితి నేడు ఎలా ఉందో చెప్పక్కర్లేదని అన్నారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం.. పరిహారంగా అంతే భూమిని మరో చోట ఇస్తామంటే ఆలోచిస్తామని స్పష్టం చేశారు. బలవంతపు భూసేకరణకు ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

## ఓట్ చోర్ గద్దీ చోడ్ కార్యక్రమంలో తలపా దామోదరం రెడ్డి




స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి

తిరుపతి నగరంలో పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశంలో ఎలక్షన్ కమిషన్ చేస్తున్నటువంటి ఓట్ల చోరీ మరియు ఈవీఎం ట్యాంపరింగ్లా వ్యవహారంలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న శైలి స్వతంత్ర భారతదేశం యొక్క విశ్వసనీయతకు గొడ్డలి పెట్టువంటిదని, ఓటు హక్కు అనేది సామాన్యమైన వ్యక్తికి సంపన్నమైనటువంటి వ్యక్తికి ఒకే హక్కును కల్పిస్తుందని అటువంటి హక్కును ఈరోజు భారత ఎలక్షన్ కమిషన్ కాలు రాస్తుందని దీన్ని నిరసిస్తూ తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, పిసిసి ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీ తమటం వెంకట నరసింహులు, ఓబిసి సెల్ జాతీయ కోఆర్డినేటర్ మురళి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు శివశంకర్, కేకేసి జిల్లా అధ్యక్షులు బాలగురవం చిరంజీవి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బాలరాజు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, ఎన్ఎస్ యువై జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ,గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, మురళి, జిల్లా కార్యదర్శి రాజన్,కేకేసి ప్రధాన కార్యదర్శి గురవయ్య, చిరంజీవి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, తడ మండల అధ్యక్షులు భాస్కర్, తిరుపతి సిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

### పదోన్నతి పొందిన పోలీస్ అధికారికి న్యాయవాదులు సన్మానం

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి

పదోన్నతి పొందిన పోలీస్ అధికారి గోపాల్ రాజు ను ఘనంగా న్యాయవాదులు సన్మానించారు. శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా కోర్ట్ లైజనింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గోపాల్ రాజుకు పోలీస్ శాఖ లో ఏఎస్ఐ గా పదోన్నతిని పొందారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో ప్రముఖ సీనియర్ న్యాయవాది కుంట్రపాకు సురేంద్రబాబు ముదిరాజ్, న్యాయవాదులు పి, వెంకటాద్రి, కెవి రమణయ్య, భీమేశ్వరి, జనార్ధన్, కాకి చిన్న అంకయ్య, షణ్ముగం తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# అన్నదాత సుఖీభవకు నమోదు చేసుకోండి - తహసిల్దార్ భారతి

స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకంను అందుకోని రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తొట్టంబేడు తహసిల్దార్ భారతి సూచించారు. పథకం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన రైతులు ఇంటికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె అన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ – సెటిల్‌మెంట్ భూమి కలిగి ఇప్పటివరకు అన్నదాత సుఖీభవ లబ్ధి పొందని రైతులు మాత్రమే నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. పట్టాదారు ఆధార్ నెంబర్, పాసుబుక్ తీసుకొని సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. ముందుగా సంబంధిత విఆర్ఓను సంప్రదించి పాసుబుక్‌కు ఆధార్, మొబైల్ నంబర్ తప్పనిసరిగా లింక్ చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.




పట్టాదారు మరణించిన సందర్భంలో ఆ భూమిపై హక్కులు వారసులకు బదలాయించే ప్రక్రియను రెవెన్యూ అధికారుల వద్ద పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆ తర్వాత వారసుల పేరుతో పథకానికి నమోదు చేసుకోవచ్చని వివరించారు.ప్రభుత్వం రైతుల ప్రయోజనమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, లబ్ధి అందని ప్రతి అర్హుడికి చేరే వరకు కృషి చేస్తామని తహసిల్దార్ పేర్కొన్నారు. తొట్టంబేడు మండలం పరిధిలో ఇప్పటివరకు 963 మంది రైతులకు లబ్ధి అందలేదని, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించామని తెలిపారు.సచివాలయ స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్ఓలు, రెవెన్యూ అధికారులు కలిసి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. రైతులు ఎలాంటి సందేహాలున్నా సచివాలయం లేదా తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాయం అందించి, వ్యవసాయం సులభతరం చేయాలన్నదే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన రైతు తప్పకుండా నమోదు చేసుకుని లబ్ధి పొందాలని తహసిల్దార్ భారతి పిలుపునిచ్చారు.

## "శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో 10 మందితో పాలక కమిటీ "



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 18

నెల్లూరు జిల్లాలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకొని నిత్యం భక్తుల సందడితో పర్వదినాలలో విశిష్టత కలిగిన శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ కమిటీ నియామకం సోమవారంఏకగ్రీవంగా ఎంపికై ప్రమాణస్వీకారాలు చేశారు. చైర్ పర్సన్ కోడూరు రాజేశ్వరి తో పాటు కర్పూరపు భాస్కర్ రెడ్డి జానాజ్యోతి నెల్లూరు కల్పన పాండుగుల అమృత మద్ది నేటితిరుపాలు అన్నం శివ శంకర్ బూదూరు మురళి ఎస్ పిచ్చ మ్మఎక్స్ అఫిషియో సభ్యులుగా దేవస్థానం అర్చకులు బి శ్రీనివాసన్ ఉన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన సురేష్ నాయుడు



వెంకటాచలం స్వర్ణసాగరం ఆగస్టు 18

మండలంలోని తిరుమలమ్మ పాలెం లో సోమవారం జనసేన పార్టీ సమన్వయకర్త బి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో స్త్రీ శక్తి పథకం ప్రారంభించారు .కూటమిపాలనలో అమలు చేసిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళలు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరు-స్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీహరి జనసేన నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ప్రమాణ స్వీకారానికి హాజరైన టిడిపి నేతలు భక్తులు




తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 18

మండలంలోని వరిగొండ గ్రామంలో శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ ప్రమాణ స్వీకార సందర్భంగా సోమవారం టిడిపి ప్రధాన నేతలు కార్యకర్తలు అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చైర్ పర్సన్ రాజేశ్వరి శ్రీనివాసుల రెడ్డి దంపతులను అభినందించి సన్మానించారు. ప్రమాణ స్వీకారానికి హాజరైన వారిలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, జాఫర్ సాబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కోణతం రఘు బాబు ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్ కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులు ఆర్ బాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించడంలో కృషిచేసిన కర్పూరం శ్రీనివాసుల రెడ్డి దేవస్థాన అర్చకులు భక్తులు ఉన్నారు

## అనధికార కొళాయి కనెక్షన్లు తనిఖీ..!

### మేరకు మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ.!

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 18.



పట్టణంలోని అనధికారిక కొళాయి కనెక్షన్లపై కమీషనర్ ఫజులుల్లా ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ తనిఖీ లు చేపట్టారు. సోమవారం ఉదయం పట్టణంలోని భరత్ నగర్ పరిసర ప్రాంతాల్లోన్ని అనధికారిక కొళాయి కనెక్షన్లను గుర్తించి ఇంటి యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటి అనుమతి లేకుండా, పన్ను చెల్లించకుండా కొళాయి నీటిని ఏలా వినియోగిస్తున్నారని ప్రశ్నించారు. ఇది చట్ట వ్యతిరేఖమని, తక్షణమే కొళాయి కనెక్షన్లను క్రమబద్ధికరించుకోవాలని ఆదేశించారు. లేని పక్షంలో కొళాయి కనెక్షన్ ను తొలగించడమే కాకుండా ఇన్నాళ్లు అక్రమంగా కొళాయి నీరు వాడినందుకు గాను చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆ ప్రాంతంలోని కొన్ని పన్నులు విధించని భవనాలను గుర్తించి వెంటనే కొలతలు తీసుకొని పన్నులు కట్టించాలని సచివాలయ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## పేటమిట్ట లో బహుళ కంపెనీలతో మెగా జాబ్ మేళా

### – పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ వెల్లడి

పూతలపట్టు స్వర్ణ సాగరం ఆగస్టు 18

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీ ఎస్ ఎస్ డి సి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సీడప్ ఎస్ ఈ ఈ డి ఏ పి సంయుక్త ఆధ్వర్యంలో, ఆగస్టు 20, 2025 (బుధవారం) నాడు పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో గల అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో బహుళ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు తెలిపారు.

ఈ జాబ్ మేళాలో 25 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయి.

అర్హతలు: ఎస్ ఎస్ సి .ఇంటర్, ఐటిఐ. డిప్లొమా,. డిగ్రీ, . బి ఫారం, ఎంబీఏ .ఉత్తీర్ణులు. వయస్సు పరిమితి: 18 నుండి 33 సంవత్సరాలు.

జీత శ్రేణి: నెలకు రూ.13,000 నుండి రూ.41,000 వరకు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ గారు మాట్లాడుతూ, "నిరుద్యోగ యువత ఈ అపూర్వమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పూతలపట్టులో జరుగుతున్న ఈ జాబ్ మేళా స్థానిక యువతకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది" అన్నారు.

మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:నాగరత్న: 8520048041,,లోకేష్: 9963561755

## డెంగ్యూ మలేరియా దోమల నివారణ పై అవగాహన



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 18

తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ ఆదేశాల మేరకు కిరణ్ కుమార్ డిప్యూటీ డెమో, రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అత్తూరు గ్రామం లో జరిగిన గ్రామ సమాఖ్య సమావేశము నందు నీటి కాలుష్యము, డెంగ్యూ మలేరియా వ్యాధులు లక్షణాలు దోమల నివారణ చర్యలు తదితర విషయాల పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అటువంటి కలుషిత నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందని కనుక నీటిని కాచి చల్లార్చి తాగాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పరిసరాలలో నీరు నిలువ ఉన్నట్లైతే దోమలు వృద్ధి చెందుతాయని, దోమకాటు వలన మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. జ్వరము, తల నొప్పి, కండరాల నొప్పి, వాంతులు, కంటి లో నొప్పి మొదలైన లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అనగా పరిసరాలలో ముఖ్యం గా కొబ్బరి చిప్పలు, టైర్లు, తొట్టెలు మొదలైన వాటి లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం, పచ్చివేపాకు పొగ వేసుకోవడం, కిటికీ లకు మెష్ లు బిగించు కోవడం వంటివి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తిరుపాల్ సిసి, సుకన్య ఆరోగ్య కార్యకర్త, మనిరత్నం అమ్ములమ్మ సంఘ మిత్రలు, నిర్మల, పార్వతి ఆశ కార్యకర్తలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## "సోమిరెడ్డి సహాయ సహకారాలతో శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి కృషి

### దేవస్థాన చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకార సందర్భంగా' కోడూరు రాజేశ్వరి'



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 18

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కోడూరు రాజేశ్వరి తెలిపారు. సోమవారం దేవాదాయ కమిషనర్ కే రామచంద్ర మోహన్ ఆదేశాలతో నెల్లూరు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కే జనార్ధన రెడ్డి ఇన్స్పెక్టర్ శ్రీనివాస బాబు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి తాత శ్రీనివాసులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పాటు పాలకమండలి సభ్యులతో కలిసి దైవం తనకు కల్పించిన చైర్ పర్సన్ పదవికి న్యాయం చేస్తానని భక్తుల మనోభావాలు కాపాడుతానని తెలిపారు. తాను తన భర్త విజయ డైరీ డైరెక్టర్ కోడూరు శ్రీనివాసుల రెడ్డి ఈ ఆలయ భక్తులుగా మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. రాజేశ్వరమ్మ శ్రీనివాసుల రెడ్డి దంపతులను స్థానిక నేతలు భక్తులు అభిమానులు అభినందించి సత్కరించారు

# నాయుడుపేటలో భారీ వినాయక విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు.

### వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోట్లపూడి రాజేష్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు.

వినాయక చవితి పర్వదినం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్ లో సినిమా సెట్టింగులతో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నాయుడుపేట వినాయక చవితి కమిటీ సభ్యులు సన్నాహాలు ప్రారంభించారు.ఈనెల 27వ తేదీ వినాయక పండుగ సందర్భంగా ఏర్పాటు చేయనున్న భారీ వినాయక విగ్రహాన్ని హైదరాబాద్ నుండి తెప్పించనున్నారు.27వ తేదీ ఉదయం అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు.వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు భారీ సెట్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోట్లపూడి రాజేష్, భారతాల సాయిరామ్ కిషోర్, గోనుపల్లి గురుమూర్తి,బల్లి కుమార్,ఆవుల సుధాకర్, బయ్యా రామారావు బయ్యా రమేష్, దేవత గోపి,శంకర్ లాల్,సొల్లేటి రమేష్ చింతంరెడ్డి మురళి,డిటిడిసి సురేష్,వెంకయ్య,రామకృష్ణ, స్టాలిన్,నజీర్,దయాకర్,సత్య, రాఘవ,మధు,మౌనిష్,సొల్లేటి మోహన్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా వినాయక ఉత్సవం అంగరంగ వైభవంగా నాయుడుపేట పట్టణంలో నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా భారీ వినాయక విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లకు బెంగాల్ నుండి వచ్చిన కళాకారులు సినిమా సెట్టింగ్ తరహాలో పనులు ప్రారంభించారు.నాయుడుపేట వినాయక చవితి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గత పాతికేళ్లుగా జరుగుతున్న ఉత్సవాల్లో నాయుడుపేట పట్టణంతోపాటు చుట్టుపక్క మండలాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుంది.అనంతరం సెప్టెంబర్ 4వ తేదీన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ నిమజ్జనం చేసేందుకు వినాయక విగ్రహాన్ని తూపిలిపాలెం సముద్రానికి తరలించనున్నారు.




# "కరేడు" నిరసనలో అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం తోటపల్లి గూడూరు మండల కమిటీ



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 18**

ఛలోకరేడునిరసనవ్యక్తం చేసిన సిపిఎం ప్రజాసంఘాల నేతలు కార్యకర్తలఅక్రమ అరెస్టులను తోటపల్లి గూడూరు సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో సోమవారం నరుకూరు సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూఉలవపాడు మండలంలోనికరేడు గ్రామంలో మూడు పంటలు పండే రైతుల భూములను కార్పొరేట్ సంస్థకు అప్పగించే ప్రయత్నాన్నిప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శించారు. బలవంతపు భూసేకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కమిటీ సభ్యులు మోచేర్ల రాధయ్యప్రభావతమ్మ బి వెంకటసుబ్బయ్య నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి ఏ గోపి శివ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# "కొత్తదొరువు"ఆక్రమణదారునికి పంచాయతీ కార్యదర్శి నోటీసు జారీ



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 18**

మండలంలోని ఈదూరుగ్రామపంచాయతీ పరిధిలోని కొత్త దొరువుసుమారు ఎకరా 40 సెంట్లు ప్రస్తుతం దీని ఖరీదు రూ 20 లక్షలు ఆక్రమణకు గురైనట్లుపోలవరపు కార్తికేయపంచాయతీ కార్యదర్శి దృష్టికి తేవడం జరిగింది. దీనిపై విచారణ జరిపిన కార్యదర్శి ఆక్రమణదారునికినోటీసు జారీ చేశారు. ఆక్రమణలు తక్షణం ఖాళీ చేయాలని నోటీసులో పేర్కొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా పసుపులేటి కళావతి వీరేందర్.

## మహిళా సాధికారతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

## కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు పసుపులేటి కళావతి వీరేందర్.

**స్వర్ణ సాగరం డోర్నకల్,ఆగస్టు18**



మహిళా సాధికారతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు పసుపులేటి కళావతి వీరేందర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ విప్ ,స్థానిక శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన పసుపులేటి కళావతివీరేందర్ ను మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అందించే వివిధ సంక్షేమ ఫలాలతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని, మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని,మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు పసుపులేటి కళావతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని, స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కి, ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షుడు డిఎస్ జగదీష్, జిల్లా,మండల, గ్రామల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భార్యను గొంతుకోసి చంపిన కేసులో ముద్దాయి అరెస్ట్



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 18**

బంగారుపాళ్యం మండల పరిధిలోని కొదమడుగు గ్రామ పంచాయతీ బీసీ కాలనీకి చెందిన జగన్నాథం కుమారుడు 30 సంవత్సరాల వయసు కలిగిన హరిబాబు తన భార్య ప్రియాంకను అనుమానంతో 16-8- 2025వతేదీ ఉదయం 10 గంటలకు కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. ఈ ఘటనపై ప్రియాంక తల్లి పిర్యాదు మేరకు బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కాబడింది. ఈ కేసు నందు ముద్దాయి హరిబాబు ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు

**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ**



మండలంలోని కలివెట్టు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ డాక్టర్ మురళీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి %ఐచీ%.వెంకటేశ్వర్లు బాల్య వివాహాల చట్టం పై అవగాహన కల్పించడం జరిగినది. ఆడపిల్లలందరూ శారీరకముగా మానసికముగా ఎదిగిన తర్వాతహామరియు ఆర్థికంగా స్థిరపడిన తరువాతహాఅంటే 21 సంవత్సరములు వయసు నిండిన తర్వాత వివాహాలు చేసుకోవాలని చదువుపై శ్రద్ధ నుంచి ఉన్నత చదువులు చదువుకొని ఏదో ఒక కొలువులో చేరిన తరువాత వివాహం చేసుకుంటే మంచి ఆరోగ్యం, ఆరోగ్యవంతమైన పిల్లలు సుఖ సంతోషాలతో ఉన్న కుటుంబము, ఆర్థికముగా ఎదుగుదల ఉండి మాతృ మరణాలు శిశు మరణాలు లేనటువంటి సమాజాన్ని ఏర్పరచగలరు అని తెలిపారు అలా కాక చిన్న వయసులోనే వివాహాలు జరిపించినట్లయితే శారీరకంగా ఎదగనందు వల్ల రక్తహీనత వల్ల గర్భసంచి పట్టుత్వము లేనందు వల్ల హార్మోన్స్ సక్రమంగా పనిచేయునందువల్ల అబార్షన్స్ అయిపోవడం, నెల తక్కువ పిల్లలు పుట్టడం, బరువు తక్కువ పిల్లలు పుట్టడం తల్లి బిడ్డ అనారోగ్య పాలై మాతృ మరణాలు శిశు మరణాలు సంభవించే అవకాశాలు మెండుగా ఉంటాయి. అలాగే మానసికముగా ఎదుగుదల లేని కారణంగా కుటుంబంలో కలహాలు ఏర్పడి విచిన్నము అయ్యే అవకాశాలు ఉంటాయి. ఆర్థికంగా నిలదొక్కు కొన్నట్లయితే సుఖ సంతోషాలతో పిల్లలకు మంచి భవిష్యత్తు సుఖమైన జీవితాన్ని గడపవచ్చు.హాబాల్య వివాహ చట్టాన్ని అతిక్రమించి బాలికలకు వివాహము జరిపించినట్లయితే చట్టరీత్యా పెళ్లి కుమారున్ని వారి తల్లిదండ్రులను పురోహితున్ని వివాహానికి హాజరైన వారిని అందరిని శిక్షర్తులు భావించెదరు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టు నియోజకవర్గం. కొదలమడుగులో కృష్ణాష్టమి వేడుకలు.





**బంగారుపాళ్యం ఆగస్టు 18**

:బంగారుపాళ్యం మండల పరిధిలోని కొదలమడుగు గ్రామపంచాయతీలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొదలమడుగు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా ఊరేగించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ఆగస్టు16 శనివారం నాడు కొదలమడుగు గ్రామంలో వేదిక నిర్మించి,కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు,భగవద్గీత శ్లోక పారాయణం చేసి 3వ రోజైన ఆగస్టు18 సోమవారం శ్రీకృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ వీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక - కొదల మడుగు ఉత్సవ నిర్వాహకులు ప్రభాకర్ మరియు బంగారుపాళ్యం కమిటీ అధ్యక్షుడు సభ్యులు డి. బాలాజీ,రాజేష్, విలవనాథ్,చంద్ర శేఖర్, పి. ధనుంజయ,అన్బరసన్, మురుగన్,రాజేష్, ప్రతాప్, సతీష్,పాండి రాజన్, తదితరులు పాల్గొన్నారు ఈ ఊరేగింపులు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు కుమారుడు ఎన్ పి పృథ్వీ పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు

# తవణంపల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ గాపదవి బాధ్యతలు స్వీకరించిన అమరేంద్ర నాయుడు

## డైరెక్టర్లుగా చింతగుప్పల భూపతి నాయుడు సి మునీంద్ర



**స్వర్ణసాగరం తవణంపల్లి ఆగస్టు-18**

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం తవణంపల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అమరేంద్ర నాయుడు డైరెక్టర్ గా సిద్ధగుప్పల భూపతి నాయుడు, సి మునేంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం పాటుపడతామని తెలిపారు గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసింది.

తవణంపల్లి బ్రాహ్మణపల్లి ద్వారకాపురం లలో కనీసం కార్యాలయాలు కూడా లేవు రైతులకు ఎరువులు వేరుశనగలు యూరియా సకాలంలో అందించి వారికి తోడ్పాటు ఇచ్చిరైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాము అని తెలిపారు. ఈరోజు బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మరియు డైరెక్టర్లకు కారకంపల్లి లోకనాథ నాయుడు, మహదేవ నాయుడు, పాపుదేసి చిన్న, మారేడుపల్లి రెడ్డప్పనాయుడు, బంగారుపాల్యం వ్యవసాయ కమిటీ డైరెక్టర్ గురజాల జగదీష్, పుణ్యసముద్రం జ్యోతి, పార్ధసారథి, తిరుకుమార్, రామకృష్ణాపురం ప్రభాకర్ నాయుడు కంపలపల్లి బూత్ కమిటీ అధ్యక్షులు చింతగుప్పల రజిని కుమార్, రాష్ట్ర తెలుగు యువత, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆర్ శరవణ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు డిసిసిబి బ్యాంకు అధికారులు వారిని సన్మానించారు.

# తోటపల్లి గూడూరు లో డయాగ్నస్టిక్ విజిట్




**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 18**

తోటపల్లి గూడూరు బిట్ వన్ మరియు పాపిరెడ్డి పాలెం గ్రామాలలో ఆత్మ జిల్లా వనరుల కేంద్రం తరపున డయాగ్నస్టిక్ ఫీల్డ్ విసిట్ వివిధ పంటల ఆశించు చీడపీడల నిర్ధారణ క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగినది వరి పంటలో నల్ల వోక్కు మరియు ఆకు నల్లి గుర్తించడం జరిగినది నల్లవక్కు నివారణకు గాను ప్రొపికోనజోల్ 1 ml /1 litre నీటిలో లేదా కాసుగామైసిన్2.5ml/1 లీటరు నీటిలో కలిపి పంట బాగా తడిచేటట్లు పిచికారి చేయాలని ఆకు నల్లి తక్కువగా ఉన్నట్లయితే ప్రొఫెనోపాస్2ml1 లీటర్ నీటిలో మరియు ఎక్కువగా ఉన్నట్లయితే స్పైరో మెసెఫిన్1ml/1 లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు దేవసేనమ్మ వ్యవసాయాధికారి రామ్మోహన్ శాస్త్రవేత్తలు మధుసూదన్ మరియు విజయ్ కుమార్ నాయక్ మండల వ్యవసాయాధికారి శిరీష రాణి గ్రామ వ్యవసాయ సహాయకులు వినీల్ పార్వతి మరియు రైతులు పాల్గొన్నారు

# నేడు కాణిపాకం వద్ద నూతన కరెంటు పోలు ఏర్పాటు



**కాణిపాకం , ఆగస్టు 18 స్వర్ణ సాగరం**

కాణిపాకం నూతన కరెంటు పోలు ఏర్పాట్లు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు 2025 సంవత్సరం బ్రహ్మోత్సవాలు భాగంగా, అగరంపల్లి, కాణిపాకం టెంపుల్ ఫీడర్, బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద నూతన కరెంటు పోళ్ల ఏర్పాటు చేస్తున్నట్లు కాణిపాకం విద్యుత్ ఏ.ఈ. బి.కిరణ్ కుమార్ తెలిపారు, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ ఉండదని ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు.

స్వర్ణసాగరం



# తొలగించిన అర్హుల పింఛన్లు పునరుద్ధరించాలి



**చిత్తూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 18**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల రీ - అసెస్మెంట్ ప్రక్రియలో భోగస్ పింఛన్ల ఏరివేత పేరుతో వైద్యుల బృందం చేసినటువంటి వైకల్య నిర్ధారణలో నిజమైనవికలాంగులకు స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పింఛన్లు నిలుపుదల చేస్తున్నట్లు వికలాంగులకు నోటీసులు అందించడంతో ఖంగు తిన్న అర్హులైన వికలాంగులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సదరు విషయమై 18-8-2025 వ తేదీన చిత్తూరు కలెక్టరేట్ లో పీ జీ ఆర్ ఎస్ ఎదుట చిత్తూరు జిల్లా వికలాంగుల జేఏసీ ఆధ్వర్యంలో బాధిత వికలాంగులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో జేఏసీ నేతలు- కలెక్టర్ బయటకు రావాలని, తొలగించిన అర్హుల పింఛన్లు పునరుద్ధరించాలని, అర్హులైన వికలాంగుల వైకల్య పునఃపరిశీలనలో అనర్హులుగా నిర్ధారించిన సంబంధిత ప్రభుత్వ డాక్టర్లను తక్షణమే సస్పెండ్ చేలని, వికలాంగుల ఐక్యత వర్ధిల్లాలి అని భారీ ఎత్తున నినాదాలు చేశారు. సుమారు గంట సేపు తర్వాత కలెక్టర్ ధర్నా కార్యక్రమం వద్దకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వికలాంగులకు సచివాలయ సిబ్బంది అందజేసిన పింఛన్ల తొలగింపునకు సంబంధించిన నోటీసులను స్వయంగా పరిశీలించారు. పొరపాట్లు జరిగాయని, పొరపాట్లు సరిదిద్దు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి కలెక్టర్ తో మాట్లాడుతూ 15,000రూ పింఛను దారులను వారి ఇంటి వద్దనే మరల రీ అసెస్మెంట్ చేయాలని, మిగిలిన వారిని యదావిధిగా రీ అసెస్మెంట్ చేయాలని, ఆగిపోయిన పింఛన్లకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కలెక్టర్ ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ధర్నా కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి నాయకులు సుమతి, లీలాపతి నాయుడు, మురళి గౌడ్, ఏకాంబరం, సుబ్రమణ్యం, మోహన్, చిరంజీవి, సుబ్బమ్మ, ప్రశాంతి, చెంచులక్ష్మి, కవిత, రమేష్, కాంచన, మాధవి మరియు 400 మందికి పైగా వికలాంగులు పాల్గొన్నారు.

# పల్లె పాఠశాలను- జాతీయస్థాయిలో నిలిపిన మధు..

## -ప్రధానోపాధ్యాయురాలు కళావతి



**శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (ఆగస్టు 19)**

ఎక్కడో మారుమూలన ఉన్న పాఠశాలను... జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రతిభ కనబరిచిన మధుకు మనమందరం చేయూతనిచ్చి ప్రోత్సహిస్తే, మరెన్నో పోటీలలో ఉన్నత ప్రతిభ కనబరచడానికి వీలుంటుందని ప్రధానోపాధ్యాయురాలు కళావతి మాట్లాడారు . సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు, చదువు అవసరం అన్నారు. నేడు ప్రపంచంలో క్రీడలు అనేది... ఒక పాఠ్యాంశం. ఆ పాఠ్యాంశాన్ని వంట పట్టించుకుంటే. .. పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి ఒక ఆణిముత్యంలా ప్రతి ఒక్కరు రాటు తేలడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అందుకే ప్రతి విద్యార్థి, విద్యార్థినులు చదువుతోపాటు, క్రీడలకు ప్రాముఖ్యం ఇవ్వాలన్నారు. మండలంలోని గంగమ్మ గుడి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధు విద్యార్థి పదవ తరగతి చదువుచున్నాడు. ఇతనిది ఒక పేద కుటుంబం.మధు షూటింగ్ బాల్ ,సబ్ జూనియర్స్ క్యాటగిరిలో జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు .ఈనెల 22 నుంచి 24 వరకు బీహార్ రాష్ట్రంలోని, బుద్ధగయ, కాల్ చక్ర క్రీడా మైదానంలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్లో ఆంధ్ర రాష్ట్రం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రపంచ స్థాయిలో జరిగే ప్రతిష్టాత్మమైన ఒలంపిక్స్ క్రీడల్లో పాల్గొని రానిస్తే దేశం గర్విస్తుందని ప్రధానోపాధ్యాయురాలు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు అభినందనలు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడైన లోకనాథంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బాలాజీ, చంద్రశేఖర్, బాబు, హిందీ ఉపాధ్యాయురాలు పద్మశ్రీ, సత్య, జానకి, సరోజమ్మ ,ప్రసన్న కుమారి, అరుణ ,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పథకం అవార్డు గ్రహీత సీఐ కత్తి శ్రీనివాసులకు ఘన సన్మానం






**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 18**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులకు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా, చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాలతో, కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా సేవా పథక అవార్డును అందుకున్నారు. తమ మండల పరిధిలో అవార్డు అందుకున్న సిఐ కత్తి శ్రీనివాసులను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ పీ ధరణి కుమార్ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలలు వేసి స్వీట్స్ అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్ధన్ గౌడ్,రాధాకృష్ణ, మడుపోలూరు సూరి నాయుడు, బీసీ రవి నాయుడు, రమేష్, హరి ప్రసాద్,గురు స్వామియాదవ్,నాగరాజు బోయుడు, ఎన్ పిఎస్ శివ, తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కాలువ ఆక్రమణలు తొలగించాలని వినతి



**పెళ్ళకూరు స్వర్ణసాగరం ఆగస్టు 18.**

మండలంలోని చేలపాటూరు చెరువుకు చావలి సప్లై ఛానల్ ద్వారా సాగునీరు సరఫరా చేసే వ్యవసాయ కాలువను ఆక్రమణల నుండి తొలగించి క్రమబద్ధీకరించాలని సోమవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే లో పలువురు రైతులు తహసిల్దార్ హరికృష్ణ ను కలిసి వినతి పత్రం అందించారు. 71 వ నంబర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చిల్లకూరు వడ్డిపాలెం సమీపంలో జీలపాటూరు చెరువుకు సాగునీరు సరఫరా చేసే వ్యవసాయ కాలవను ఆక్రమించి రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టారు. తద్వారా సాగునీరు చెరువుకు సరఫరా కావడం లేదని రైతులు వాపోయారు. ఈ విషయమై పలుమార్లు తిరుపతికి చెందిన నేషనల్ హైవే అథారిటీ అధికారులకు విన్నవించినప్పటికీ స్పందించలేదని వాపోయారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో చెరువుకు సాగునీరు సరఫరా కాకపోతే గ్రామంలోని వ్యవసాయ భూములన్నీ బీడుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల వ్యవసాయ కాలువ ఆక్రమణ తొలగించి పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందమూడి శివకుమార్, రైతులు ప్రకాష్, రమణయ్య, రాఘవయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పంటలపై మక్కువ చూపండి...

## ఎంపీడీవో మోహన మురళి

**శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (ఆగస్టు 19)**



ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే వంటింటి పంటలతో ఆరోగ్యం మెండుగా ఉంటుందని ఎంపీడీవో మోహన మురళి తెలిపారు. సోమవారం మండలం అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయం పంటలతో వివిధ రకాల కూరగాయలు విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా వివిధ పంటలను, కూరగాయలను పండించడానికి సంసిద్ధం చేయాలని ఆర్టికల్చర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సీఎన్ అఫ్ స్టాఫ్, ఏం టి రాజ ప్రతాప్, మార్కెటింగ్ ఏం టి ముని రా, డిజిటల్ ఇంటర్నన్ రేవతి, ఐ సి ఆర్ పి సౌందర్య, భాస్కర్ రెడ్డి, తదిత రైతులు పాల్గొన్నారు.

# వినాయక స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం



**కాణిపాకం, ఆగస్టు 18 స్వర్ణసాగరం**

కాణిపాక స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం 1,00,000 రూపాయలు, దాత సి హెచ్ వి కే రామ మూర్తి గుంటూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, ఉన్నారు.

# మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ





**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ**

మండల కేంద్రంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం మధ్యాహ్నం భోజనం తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలో లో ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా చూసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు, చదవటం రాయడంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# చిత్తూరు జిల్లా ఉత్తమ డాక్టర్ గాడాక్టర్ శిరీష



**బంగారుపాలెం స్వర్ణ సాగరం.ఆగస్టు 18**

చిత్తూరు జిల్లా ఉత్తమ డాక్టర్ గా బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శిరీష చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి,బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు రోగులు పడుతున్న కష్టాలను గుర్తించి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నిధులతో ఆసుపత్రి నందు విల్ చైర్లు,కుర్చీలు,ఆపరేషన్ టేబుళ్ళు,దుప్పట్లు,దుప్పట్లు అందించి రోగులకు సకాలంలో ఉత్తమ సేవలు అందిస్తూ వారికీ కావాల్సిన మందులు అందుబాటులో ఉంచి గర్భవతులకు డెలివరీ ఆపరేషన్ లు చేస్తూ, రోగులకు జిల్లా వైద్య అధికారులతో మాట్లడి భోజన సౌకర్యం కల్పించి ప్రతి ఒక్క రోగి ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే విదంగా సేవలు చేస్తునందుకు డాక్టర్ శిరీష సేవలను గుర్తించి ఉత్తమ జిల్లా డాక్టర్ గా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా చిత్తూరు నందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు డాక్టర్ శిరీష ను సోమవారం బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి నాయుడు, ఆసుపత్రి సిబ్బంది శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు జనార్ధన్,రాధాకృష్ణ,రవినాయుడు, రమేష్,హరి,గురుస్వామి యాదవ్,నాగరాజ నాయుడు, ఎన్ పి శివ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ఐ.ఇ.సి క్యాంపెయిన్ హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన.

**స్వర్ణ సాగరం(నాయుడుపేట)ఆగస్ట్ 18.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో నవ-జీవన్ ఆర్గనైజేషన్ సిసిపియు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్ కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నాయుడుపేటలోని విక్రమ్ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరిగింది. సోమవారం ఈ కార్యక్రమములో భాగంగా ప్రాజెక్ట్ మేనేజర్ కె. బాలాజి మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు,ఎలా వ్యాపించదు,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్,క్షయ వ్యాధి సంబందం గూర్చి సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు,ఏ.పి.శాక్స్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కామిరెడ్డి సుబ్బారెడ్డి,లెక్చరర్ యమ్ నరేంద్ర, ఓ.ఆర్.డబ్ల్యూలు టి.శ్రావణి, యమ్ సాయి,ఎ.యన్.యమ్ జి శ్రీ లత, పి.ఇ లు మరియు 100 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. తదుపరి బిరదవాడ ప్రాంతాల్లో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో 80 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.వీరిలో 15 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.